క్లుప్తంగా

చిన్నారులకు అక్షరాభ్యాసం



అక్షరాభ్యాసం చేయిస్తున్న అర్చకులు

ధారూరు: మండల కేంద్రంలోని పాండురంగ స్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం సరస్వతీదేవి అష్టోత్తరం, ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం వివాహ సాఫల్యం కోసం గణనాథుడికి సహస్ర నామాలతో అర్చన, చేయిస్తున్నామని, 10న విఘ్నేశ్వరునికి అష్టోత్తర కార్యక్రమం, 11న మధ్యాహ్నం అన్నదానం చేసి ఆలయంలో ప్రతిష్ఠించిన వినాయకుని నిమజ్జన సామూహిక ఊరేగింపు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



తాండూరు రూరల్: వినోద్, పురుషోత్తం రెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

అనంతగిరి: పీఆర్టీయూ వికారాబాద్ మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కేదారనాథ్, ప్రధాన కార్యదర్శిగా రాఘవేందర్, గౌరవ అధ్యక్షుడిగా సతీష్‌కుమార్, అసోసియేటెడ్ అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఎండీ ఇబ్రహీం, మహిళా అధ్యక్షురాలిగా సునీతామేరి, ఉపాధ్యక్షుడిగా ఎండీ తాజుద్దీన్, కార్యదర్శిగా స్వరూప, గోపాల్ ఎన్నుకున్నారు.

తాండూరులో,.

తాండూరు రూరల్: తాండూరు మండల పీఆర్టీయూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నుకున్నారు. తాండూరు మండల నూతన అధ్యక్షుడిగా జోన్నల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా పటోళ్ల పురుషోత్తంరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా ప్రభు, కార్యదర్శి శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా బాల్‌రాజ్ , నరేందర్, మహిళా ఉపాధ్యక్షురాలు స్వాతి, మహిళా కార్యదర్శి శారదను ఎన్నుకున్నారు. పీఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి చేతుల మీదగా ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి , నర్సింహారెడ్డి ,మృత్యుంజయస్వామి, రవికుమార్, వైద్యనాథ్, నాగప్ప, కిష్టప్ప, నర్సింరెడ్డి, లక్ష్మయ్యలు ఉన్నారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులను ఉపాధ్యాయులు శాలువ, పూలమాలలతో సన్మానించారు.

మాజీ మంత్రి మాణిక్‌రావుకు నివాళి



విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

తాండూరు: తాండూరు ప్రాంత కీర్తి ప్రతిష్టలను దేశవిదేశాలకు తీసుకెళ్లిన ఘనత మాజీ మంత్రి మాణిక్‌రావుకే దక్కుతుందని తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న అన్నారు. ఆదివారం మాణిక్‌రావు వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మల్లప్ప మడిగే ప్రాంతంలోని ఆయన విగ్రహం వద్ద కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల నాయకులు నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ఎంపీటీ హాల్‌లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమం నిర్వహించారు.

ఉత్సవ సమితికి విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న రినీష్‌రెడ్డి

తాండూరు: మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి కుమారుడు పట్నం రినీష్‌రెడ్డి పట్టణంలోని హిందూ ఉత్సవ సమితికి రూ.2 లక్షల 50 వేలు నగదును ప్రధాన కార్యదర్శి నర్సింలుకు అందజేశారు. అలాగే, పట్టణంలోని పలు వినాయక మండపాలకు వెళ్లి గణనాధుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఒక్కో గణనాధుడి మండపానికి రూ.5 వేలు అందజేశారు. సహాయం చేయడంపై భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్, రవీందర్, పరిమళ, భరత్ భూషణ్, రాజశేఖర్, బిర్కట్ రఘు, సిద్దు పంతులు, పునీత్‌కుమార్, ఆనంద్‌గౌడ్, జగదీశ్, శివానంద్, శ్రీధర్ ఉన్నారు.



తాండూరు రూరల్: పూజలు చేస్తున్న నాయకులు



మోమిన్‌పేట: ఎన్కేపల్లిలో..



తాండూరుటౌన్: సాయిపూర్ 11వ వార్డులో..



దోమ: వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు



తాండూరు టౌన్ : గోనె సంచులతో తయారు చేసిన శివతాండవ గణపతి

దండాలయ్యా..

గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో వివిధ రూపాల్లో గణనాథులు కొలువుదీరారు. భక్తులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. పలువురు రాజకీయ నాయకులు, యువతతో మండలపాల వద్ద పూజలు చేసి అందరు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. పలు వినాయక మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు. –సాక్షి, నెట్‌వర్క్



అనంతగిరి: వికారాబాద్‌లోని 24వ వార్డులో..



తాండూరు: పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి



పెద్దేముల్: పూజలు అందుకుంటున్న బొజ్జ గణపయ్య



బంట్వారం: యాచారంలో గణపయ్య సన్నిధిలో భక్తులు



కుల్కచర్ల: గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు



కొడంగల్: పూజల్లో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి



కొడంగల్ రూరల్ : రుద్రారంలో..



అనంతగిరి: వికారాబాద్‌లోని ఇంద్రానగర్‌లో..



దౌల్తాబాద్‌లో..



పరిగి: పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్



బషీరాబాద్: మంతట్టిలో..



దుద్యాల్ : హస్నాబాద్‌లో..



యాలాల: గిరిజాపూర్‌లో...



ధారూరు: పాండురంగస్వామి దేవాలయంలో..

పిచ్చి మొక్కల తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..



పిచ్చిమొక్కలతో ప్రమాదభరితంగా..



తొలగించిన తర్వాత

దుద్యాల్: మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయానికి సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు అల్లుకుని ప్రమాదభరితంగా ఉండడంతో సాక్షిలో 'అల్లుకున్న ప్రమాదం' అనే కథనం ప్రచురితమైంది. దీంతో విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ బుడ్డిల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు.

కుక్కల బెడద నివారిస్తాం

మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

అనంతగిరి: వికారాబాద్ పట్టణంలో కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడానికి చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల అన్నారు. ఆదివారం ఆమె మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్‌తో కలిసి పట్టణంలోని యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. ఆమె అక్కడ కుక్కలకు జరుగుతున్న సర్జరీలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కలెక్టర్ ప్రతీక్‌జైన్ చొరవతో పట్టణల్లోని యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌లో 42 కెనెల్స్ నిర్మించడం జరిగిందన్నారు. పట్టణంలో స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 1300 కుక్కలు ఉన్నట్లు అధికారులు గుర్తించారన్నారు. వీటన్నింటికి సర్జరీలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోనే మొ దటి సారిగా కలెక్టర్ చొరవతో వెటర్నరీ డాక్టర్లతో సర్జరీలు చేయించడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే 13 కుక్కలకు సర్జరీలు చేయడం జరిగిందని వివరించారు.



పరిశీలిస్తున్న చైర్‌పర్సన్

కుక్కల బెడద లేకుండా చూడాలి

అనంతగిరి: వికారాబాద్ నియోజకవర్గంలో కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు రాజేందర్‌గౌడ్ అన్నారు. ఈమేరకు ఆదివారం పలువురు నాయకులతో కలిసి వికారాబాద్ పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వానికి పలుమార్లు చెప్పిన ఫలితం లేకుండా పోతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో సైతం ఇదే పరిస్థితి ఉందన్నారు. ఈ విషయంలో స్థానిక, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. కార్యక్రమంలో దేవదాసు, సురేష్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం ఇలా.. తినేదెలా!

తాండూరు రూరల్: ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ బియ్యంలో వ్యర్థాలు వస్తున్నాయి. ఇలా వస్తే.. ఎలా తినాలని వినియోగదారులు వాపోతున్నారు. మండలంలోని జినుగుర్తి లో ఆదివారం రేషన్ పంపిణీ చేశారు. అందులో ఎలుక గోళికల కనిపించాయి. పేదలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేస్తున్నామని చెబుతున్నా.. ఆచరణలో అందుకు బిన్నంగా ఉందని వినియోగదారులు వాపోతున్నారు. ఈ విషయంపై డీలర్‌ను వివరణ కోరగా స్టాక్ పాయింట్ నుంచి వచ్చిన బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని డీలర్ నగేశ్ తెలిపారు. అన్నీ గ్రామాలకు ఈ సారి బియ్యంలో వ్యర్థాలు వచ్చాయని చెప్పారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

యాలాల: మండలంలోని గోరేపల్లి మాజీ సర్పంచ్ సాయమ్మ భర్త మల్కయ్య ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తంరావు, మాజీ జెడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ హన్మంతు, మహిపాల్ తదితరులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం మృతదేహం వద్ద నివాళులర్పించారు.

నిత్యావసర సరుకుల అందజేత

దుద్యాల్: మేడ్చల్ మల్కాజ్‌గిరిలో మదర్ ల్యాండ్ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథాశ్రమానికి శనివారం దుద్యాల్ గ్రామస్తులు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు కవిత, సుదర్శనమ్మ మాట్లాడుతూ.. అనాథాశ్రమానికి దుద్యాల్ గ్రామానికి చెందిన వారు ప్రతి సంవత్సరం సహాయం అందిస్తారని తెలిపారు. ఈ సంవత్సరం కూడా అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఖాజా, సత్యనారాయణ, రాములు, సంజీవ్ కుమార్, మహిపాల్ ఉన్నారు.

భూములకు పరిహారం అందించాలి

చేవెళ్ల: హైదరాబాద్–బీజాపూర్ రహదారి విస్తరణలో భాగంగా చేవెళ్లలోని లక్ష్మీనగర్ వెంచర్ వద్ద ప్లాట్లు కోల్పోతున్న బాధితులు ఆదివారం సమావేశమై తమకు న్యాయం చేయాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణకు 2018లో భూసేకరణ కోసం నోటిఫికేషన్ ఇచ్చినా ఇప్పటివరకు తమకు పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంచర్‌లో నుంచి రోడ్డు విస్తరణ మార్కింగ్ చేసి హద్దులు పాతారు. బైపాస్ రోడ్డుకు సంబంధించిన పలువురు రైతులకు పరిహారం అప్పట్లోనే అందించారన్నారు. కానీ, తమకు మాత్రం పైసా రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటిఫికేషన్ రాకముందే వెంచర్ గ్రామ పంచాయతీ అనుమతితో చేశారని చెప్పారు. అప్పుడు పైసా పైసా కూడబెట్టుకొని ప్లాట్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు. తీరా ఇప్పుడు ప్రభుత్వం రోడ్డు కోసం ప్లాట్లను తీసుకుంటున్న పరిహా రం మాత్రం చెల్లించటం లేదని వాపోయారు. తమకు పరిహారం రాకుండా వెంచర్‌లో పనులు చేపడితే పనలు అడ్డు కుంటామని హెచ్చరించారు. ఇప్పటికే అధి కారులకు సమస్యను తెలియజేశామన్నారు. అధికారులు మారుతున్నారే .. కాని సమస్య తీ రటం లేదన్నారు. బాధితులు రా జశేఖర్‌రెడ్డి, బస్వరాజ్, సందీప్‌కుమార్, కిర ణ్, ప్రతాప్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అమృత, శ్రీదేవి, నజీరసుల్తానా, షా ఫర్హన్, స య్యద్ జీశాన్ ముస్తఫా, సుదర్శన్‌రెడ్డి ఉన్నారు.

హైలెవల్ బ్రిడ్జిలను నిర్మించండి



బ్రాహ్మణపల్లి వాగును పరిశీలించిన గట్యానాయక్

మాతృభూమి అభివృద్ధి సేవా సంస్థ చైర్మన్ పాత్లావత్ గట్యానాయక్

దోమ : అధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వంతో బ్రిడ్జిల నిర్మాణానికి మోక్షం కలగడంలేదని మాతృభూమి అభివృద్ధి సేవా సంస్థ చైర్మన్ పాత్లావత్ గట్యానాయక్ అన్నారు. ఆదివారం బ్రాహ్మణపల్లి వాగు ఉగ్రరూపం దాల్చడంతో వాగు ఉధృతిని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు గోవింద్ నాయక్ , స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలు కురిసినప్పుడల్లా వాగులు ఉప్పొంగి రాకపోకలకు తీవ్ర అంతాయం ఏర్పడుతుందన్నారు. బ్రాహ్మణపల్లి, పాలేపల్లి, గొడుగోనిపల్లి వాగు ఇబ్బందులకు గురి చేస్తోందని చెప్పారు. ప్రతి ఏడాది తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నా.. అధికారులకు బ్రిడ్జిల నిర్మాణా లు చేపట్టాలనే ఆలోచన రావడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా వాగులపై హైలెవల్ బ్రిడ్జిలను ని ర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి ఆందోళన చేస్తామనిహెచ్చరించారు.

అన్నదానం



కొడంగల్ :అన్నదానంలో పాల్గొన్న భక్తులు

కొడంగల్ : పట్టణంలోని చౌడమ్మదేవి ఆలయంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. వినాయక ఉత్సవాల సందర్భంగా కాలనీవాసులు అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



ధారూరు: అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

నాగసమందర్‌లో..

ధారూరు: శ్రావణమాసం ముగిసిన నేపథ్యంలో మండలంలోని నాగసమందర్ గ్రామంలో భక్తులు గ్రామస్తులకు అన్నదానం చేశారు. అంతకుముందు గ్రామంలోని ఆంజనేయస్వామి విగ్రహానికి చందూరం పెట్టి హారతి ఇచ్చి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అధ్వాన రోడ్డుతో అవస్థలు

- గుంతలమయంగా మొయినాబాద్–చిలుకూరు దారి
- నిధులు మంజూరైనా సాగని పనులు
- పట్టించుకోని అధికారులు

మొయినాబాద్: మొయినాబాద్–చిలుకూరు రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారింది. అడుగడుగునా గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. నూతన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరై రెండేళ్లు దాటినా పనులు పూర్తికాకపోవడంతో వాహనదారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. చిలుకూరు నుంచి మొయినాబాద్ మీదుగా సురంగల్ వరకు రోడ్డు అభివృద్ధికి రెండేళ్ల క్రితం ప్రభుత్వం రూ.2.20 కోట్ల నిధులు మంజూరు చేసింది. సురంగల్ నుంచి మొయినాబాద్ వరకు బీటీ రోడ్డు వేశారు. మొయినాబాద్ నుంచి చిలుకూరు వరకు కొంత దూరం కంకరపోసి వదిలేశారు. ఆరోడ్డు మట్టిరోడ్డు కావడంతో గుంతలమయంగా మారింది. వర్షం కురిసినప్పుడు నీళ్లు రోడ్డుపై నిలిచి పెద్ద గుంతలు ఏర్పడటంతో ఇబ్బందులు పడుతున్నారు.



మొయినాబాద్ - చిలుకూరు రోడ్డు దుస్థితి